# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 25.10.2018.**

## బాణాసంచాను అక్రమంగా నిల్వ ఉంచిన ఇంటిపై టాస్క్ ఫోర్స్ మరియు కంకిపాడు పోలీసుల సంయుక్త దాడులు నిందితుడి అరెస్ట్

***నిందితుని వద్ద నుండి సుమారు .10 లక్షల విలువగల బాణాసంచా స్వాధీనం***

విజయవాడ నగర పోలీసు కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమల రావు గారి ఆదేశాల మేరకు విజయవాడ టాస్క్‌ఫోర్సు సిబ్బంది నగరంలో ఎటువంటి లైసెన్స్ లేకుండా బాణాసంచా అమ్ముతున్న మరియు నిల్వ ఉంచిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగినది. ఈ క్రమంలో భాగముగా ది.25.10.2018వ తేదిన టాస్క్‌ఫోర్సు వారకి రాబడిన పక్కా సమాచారము మేరకు టాస్క్‌ఫోర్సు ఏ.సి.పి శ్రీ పి.మురళీధర్ గారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేష్ రెడ్డి, కంకిపాడు ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజనాల శివాజి, కంకిపాడు ఎస్.ఐ శ్రీ యమ్.డి.షరీఫ్ మరియు వారి సిబ్బందితో కలసి కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎటువంటి లైసెన్స్ లేకుండా బాణాసంచాను నిల్వ ఉంచిన ఇంటిపై వారి సిబ్బందితో దాడి చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి వివిద రకాల బాణాసంచా కలిగిన 35 బాక్సులు, రూ.10 లక్షల విలువగల బాణాసంచా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...విజయవాడ టాస్క్‌ఫోర్సు వారికి రాబడిన పక్కా సమాచారము మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోలవెన్ను వారి వీధిలోని ఒక ఇంటిలో ఎటువంటి లైసెన్స్ లేకుండా బాణాసంచాను అమ్మడానికి నిల్వ ఉంచినారాని సమాచారముతో దాడి చేసి సదరు ఇంటిలో నిల్వ చేసిన వ్యక్తి అయిన వంకదారు నరసింహారావు అలియాస్ హరిబాబు(55) అనే వ్యక్తి తన ఇంటలో ఎటువంటి లైసెన్స్ లేకుండా అధిక లాభమునకు అమ్ముకోవాలనే ఉద్దేశ్యంతో జనసంచారం అధికంగా ఉన్న ఇళ్ళ మధ్యలో సుప్రీంకోర్టు ఉతర్వులను ఉల్లంగించి ప్రజా ప్రాణాలకు హాని జరుగుతుందని తెలిసి కూడా అక్రమంగా బాణసంచాను నిల్వ ఉంచిన సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి బాణాసంచా కలిగిన 35 బాక్సులు వాటి విలువ రూ.10 లక్షల బాణాసంచాను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వంకదారు నరసింహారావు ఎటువంటి లైసెన్స్ లేకుండా బాణాసంచాను తన ఇంటిలో నిల్వ ఉంచడం జరిగింది. టాస్క్‌ఫోర్సు పోలీసు వారు అతనిని మరియు స్వాధీన పరచుకున్న బాణాసంచాను మరియు నిందితుడిని సంబందిత పోలీస్‌స్టేషన్ అయిన కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడం జరిగింది.

ఎవరైనా సుప్రీంకోర్టు ఉతర్వులను ఉల్లంగించి లైసెన్స్ లేకుండా అక్రమంగా జనసంచారం ఉన్న ప్రదేశాలలో మరియు నివాసముల మధ్యలో బాణాసంచాను నిల్వ చేయడం గాని, అమ్మడంగాని చేయరాదు. బాణాసంచాను ఉంచాల్సిన ప్రదేశముచుట్టూ జనసంచారం లేకుండా చూడాలి మరియు ప్రజలు నివాసించే ప్రదేశంలో బాణాసంచా నిల్వ చేయరాదు, బాణాసంచాను నిల్వ ఉంచడానికి మరియు అమ్మడానికి నిర్ధేశిత ప్రదేశము, లైసెన్స్ కలిగి ఉండాలని విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు తెలియజేశారు.

బాణాసంచాను ఎవరైన లైసెన్స్ లేకుండా జనసంచారం ఉన్న ప్రాంతంలో నిల్వ ఉంచడం మరియు అమ్మడం వంటివి ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 2579999, 2576956 గాని డయల్ 100కు గాని, 4వ లైన్ యాప్ ద్వారాగాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నెంబరు 7328909090 మరియు చేరువ నేర నియంత్రణ అవగాహన రథంకు గాని సమాచారము అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదని ఈ సందర్భాగా విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియచేసినారు.

--xx--